ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం

వాడవాడలా మేడే వేడుకలు

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరులో ప్రపంచ కార్మిక దినోత్సవం(మేడే) పురస్కరించుకుని స్థానిక వైఎస్సార్ బ్రిడ్జి వద్ద మండల సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా శ్రామిక మహిళ కన్వీనర్ ధనశ్రీ గురువారం జెండాను ఆవిష్కరించారు. అనంతరం అంగన్‌వాడీ, ఆశా, పంచాయతీ, బిల్డింగ్ వర్కర్స్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక బస్‌స్టాండ్ సెంటర్‌లో ఓం జీసస్ అల్లా ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే దినోత్సవాన్ని చేశారు. కామధేను ఆటో మొబైల్స్ అధినేత కొల్లిపర పార్థసారథి, అనసూయ సహకారంతో మజ్జిగ పంపిణీ చేశారు. సీఐటీయూ రాష్ట్ర సభ్యుడు మద్దాల జగన్, మండల ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు గోత్రు కోటేశ్వరరావు, అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గోత్రు నాగబాబు, అంగన్‌వాడీ మండల అధ్యక్షురాలు కొడాలి అమ్మాజీ, మిడ్ డే మీల్స్ సంక్షేమ సంఘీయులు నాంచారమ్మ, రమాదేవి, మండలంలోని ఆటో వర్కర్స్, ఆశ, అంగన్‌వాడీ, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

గుడివాడ టౌన్: ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను గురువారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆంజనేయపేటలోని సీఐటీయూ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ సీపీ రెడ్డి సీఐటీయూ జెండా ఎగురవేశారు. సీఐటీయూ నాయకులు ఏషయ్య, రజిని, శివ, సురేంద్ర, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. స్థానిక నెహ్రూ చౌక్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఏఐటీయూసీ కార్యదర్శి గూడపాటి ప్రకాశ్‌బాబు, సత్యన్నారాయణ, డీ వెంకట నరసింహరావు ఏఐటీయూసీ జెండా ఎగురవేశారు. స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పారిశుద్ధ్య కార్మికుల ఆధ్వర్యంలో మేడే జరిగింది. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో కార్మికులకు ఎర్ర కండువాలు అందజేసి మజ్జిగ పంపిణీ చేశారు.


గుడ్లవల్లేరులో జెండా ఎగురవేస్తున్న కార్మిక సంఘాల నేతలు

పామర్రులో..

పామర్రు: కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా స్థానిక సీఐటీయూ కార్యాలయం వద్ద యూనియన్ నాయకులు ముళ్లపూడి విల్సన్ ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. సీఐటీయూ మండల కార్యదర్శి గంగాధర ప్రసాద్ మాట్లాడుతూ మండల పరిధిలోని 16 ప్రాంతాల్లో జెండాలను ఆవిష్కరించామని తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల సంఘ అధినేత ఎం షంషద్ ఆలీ ఆధ్వర్యంలో మేడే వేడుకలను నిర్వహించారు. ఈనెల 20వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు, రైతులు, కౌలురైతులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బరిగెల భీమేశ్వరరావు, ఇంటి రాజు, చిరికి వెంకటేశ్వరరావు, చంటి, ఆశావర్కర్స్ నాగ సావిత్రి, అంజమ్మ, గ్రామ పంచాయతీ కార్మికులు, బిల్డింగ్ కార్మికులు పాల్గొన్నారు. అలాగే ఘంటసాల కళాపీఠం ఆధ్వర్యంలో కళాపీఠం అధ్యక్షుడు కాటూరి వెంకట మురళీకృష్ణ మేడే సందర్భంగా కార్మికులకు సీట్లు పంపిణీ చేశారు. స్థానిక ఆటో యూనియన్ స్టాండ్ వద్ద గురువారం మేడే సందర్భంగా పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల కష్ట ఫలితమే సమాజ ప్రగతి అని అన్నారు. పలువురు టీడీపీ నాయకులు, ఆటో వర్కర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

మొవ్వ మండలంలో..

కూచిపూడి(మొవ్వ): మొవ్వ మండలంలో పలు గ్రామాల్లో సీపీఐ ఆధ్వర్యంలో గురువారం మేడే వేడుకలు నిర్వహించారు. కూచిపూడి సెంటర్‌లో ఏఐటీయూసీ పతాకాన్ని ముఠా కార్మికుడు అద్దంకి వెంకటేశ్వరరావు, సీపీఐ పతాకాన్ని కూచిపూడి శాఖ కార్యదర్శి కొండా నాగేశ్వరరావు ఎగురవేశారు. అలాగే కూచిపూడి పెదపూడి సెంటర్లోని సీపీఐ కార్యాలయంలో పామర్రు నియోజకవర్గ కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు పార్టీ పతాకాన్ని ఎగురవేశారు.

వీరంకిలాకులో..

పమిడిముక్కల: వీరంకిలాకులో సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే వేడుకలు జరిగాయి. సీఐటీయూ జిల్లా నాయకులు కోసూరి శివనాగేంద్ర పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఐద్వా నాయకురాలు బొల్లా వేణుకుమారి, జహీరుద్దీన్‌ఖాన్, భిక్షు, సుజాత పాల్గొన్నారు.

తోట్లవల్లూరు: మేడే వేడుకలు మండలంలోని పలు గ్రామాల్లో జరిగాయి. పెనమకూరు, గరికపర్రు, యాకమూరు, తోట్లవల్లూరు, వల్లూరుపాలెం, బొడ్డపాడు గ్రామాల్లో కార్మిక దినోత్సవాన్ని సీఐటీయూ నాయకులు, కార్మికులు జరుపుకొన్నారు. ఆయా గ్రామాల్లో నాయకులు జెండాలు ఎగురవేసి మేడే శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. నాయకులు హరిబాబు, మరీదు నాగేశ్వరరావు, కంభం కొండలబాబు తదితరులు పాల్గొన్నారు.

మండవల్లి: మేడే వేడుకలు మండవల్లిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద గురువారం నిర్వహించారు. మండవల్లి అంబేడ్కర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఎల్ఎస్ భాస్కరరావు మాట్లాడుతూ దేశంలో కార్మికులకు హక్కులు కల్పించింది అంబేడ్కర్ అని పేర్కొన్నారు.

కైకలూరులో ఎగిరిన ఎర్రజెండా

కైకలూరు: ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను కైకలూరులో సీఐటీయూ, ఏఐటీయూసీ అనుబంధ సంఘాలు గురువారం నిర్వహించాయి. కైకలూరులో బస్టాండ్, కోరుకొల్లు రోడ్, గాంధీబొమ్మ, అడవి నాయుడు, సీతయ్య హోటల్ సెంటర్లు, ఆటపాక గ్రామాల్లో కార్మిక దినోత్సవం పురస్కరించుకుని జెండా వందనం చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆటపాక నుంచి బస్‌స్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను హరించివేస్తున్నాయని విమర్శించారు. అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం తేవాలని, భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని కోరారు. మహిళా సంఘం(ఐద్వా), రైతు సంఘం, సీఐటీయూ అనుబంధ సంఘాలు ఆటో, పంచాయతీ, భవన నిర్మాణ కార్మిక, స్కీమ్ వర్కర్ల యూనియన్ల నాయకులు కె.సాంబశివరావు, బొక్కా వెంకట్రావు, పి.దివ్య, డి. వెంకట నరసింహారావు, అనిల్ కుమార్, ఎస్. జగదీశ్వరరావు, కార్మికులు పాల్గొన్నారు. కైకలూరు కోరుకొల్లు రోడ్‌లో సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి మేడే సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. గుర్రం శ్యామ్‌కుమార్, పెద్దింటి కల్యాణి, రుద్రపాక రత్నారావు పాల్గొన్నారు.


కైకలూరులో జెండా ఎగురవేస్తున్న ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నాయకులు


పామర్రులో సీపీఎం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ


కూచిపూడిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులు


వీరంకిలాకులో మేడే వేడుకలు


గుడివాడలో సీఐటీయూ జెండా ఎగురవేస్తున్న సీపీఎం నాయకులు


పామర్రులో జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కుమార్ రాజా

ఆటల పోటీలతో మానసికోల్లాసం


అంగలూరులో క్యారమ్స్ ఆడుతున్న విద్యార్థులు


గుడివాడలో వాలీబాల్ ఆడుతున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము


పామర్రులో క్రాఫ్ట్ పోటీల్లో విద్యార్థులు

కొనసాగుతున్న వేసవి విజ్ఞాన శిబిరాలు

గుడ్లవల్లేరు: వేసవి విజ్ఞాన శిబిరాలను పురస్కరించుకుని గ్రంథాలయాల్లో విద్యార్థులకు నిర్వహించే ఆటల పోటీలతో మానసికోల్లాసం చేకూరుతుందని అంగలూరు, గుడ్లవల్లేరు గ్రంథాలయాధికారులు పీవీవీ పద్మజ, వాణి తెలిపారు. వేసవి విజ్ఞాన శిబిరాల్లో భాగంగా గురువారం విద్యార్థులకు వివిధ ఆటల పోటీలను నిర్వహించారు. అంతేకాకుండా కథలు వినుట, పుస్తక పఠనం, పుస్తక సమీక్షలు, చిత్ర లేఖనం వంటి సృజనాత్మక కార్యక్రమాలను చేపట్టారు.

విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

గుడివాడ టౌన్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల కూడా ఆసక్తి పెంచుకోవాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సూచించారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో గురువారం ఆయన వేసవి శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జీవితం ఆనందమయం కావాలంటే అది క్రీడల వల్లనే సాధ్యపడుతుందని అన్నారు. ఎన్టీఆర్ స్టేడియం ఆధ్వర్యంలో 14 రకాల క్రీడలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. నెల రోజులపాటు ఈ శిక్షణ ఉంటుందని ప్రతిఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి కే రంగప్రసాద్, డాక్టర్ పొట్లూరి వంశీకృష్ణ, డీ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ టౌన్: స్థానిక రాజేంద్రనగర్‌లోని శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. శిక్షణలో భాగంగా గురువారం క్యారమ్ బోర్డుపై శిక్షణ ఇచ్చినట్లు గ్రంథాలయ అధికారిణి శాంతి తెలిపారు. వీటితో పాటు నీతి కథలు చదవడం, కథలు చెప్పించడం నిర్వహించామని పేర్కొన్నారు.


జమీగొల్వేపల్లిలో ఆటల పోటీల్లో విద్యార్థులు

పామర్రులో...

పామర్రు: చిన్నారులు క్రాఫ్ట్ నేర్చుకోవడం వల్ల వారిలో ఉన్న సృజనాత్మకత పెంపొందుతుందని పామర్రు గ్రంథాలయ అధికారి ఎం ఝాన్సీరాణి పేర్కొన్నారు. స్థానిక ద్వితీయ శ్రేణి గ్రంథాలయంలో వేసవి శిక్షణలో భాగంగా గురువారం క్రాఫ్ట్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులకు క్రాఫ్ట్‌లో మెళకువలు నేర్పించామని అన్నారు. అంతేకాకుండా టేబుల్స్‌ను చదివించడం జరిగిందని తెలిపారు.

జమీగొల్వేపల్లిలో..

వేసవి విజ్ఞాన శిబిరాల్లో భాగంగా విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించామని గ్రంథాలయ అధికారి ఎం నాగ సురేష్ పేర్కొన్నారు. విద్యార్థులు క్యారమ్స్, చెస్, లూడో, బిజినెస్, చైనీస్ చెక్కర్ ఆటల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆటల వల్ల శారీరక, మానసిక దృఢత్వం, ఏకాగ్రత-పట్టుదల, టీం వర్క్ వంటి సద్గుణాలు విద్యార్థులకు అలవడుతాయని గ్రంథాలయ అధికారి తెలిపారు.

ఆటల పోటీల్లో విజేతలైన వారికి బహుమతులను అందజేయడం జరుగుతుందని అన్నారు.


గుడివాడలోని గ్రంథాలయంలో క్యారమ్స్ ఆడుతున్న చిన్నారులు


కోరుకొల్లు గ్రంథాలయంలో స్పోకెన్ ఇంగ్లిషు నేర్చుకుంటున్న చిన్నారులు

కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లిషు శిక్షణ

కైకలూరు: గ్రంథాలయ వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా కలిదిండి మండలం కోరుకొల్లు శాఖా గ్రంథాలయంలో గురువారం చిన్నారులకు స్పోకెన్ ఇంగ్లిషు, పుస్తక పఠనం నిర్వహించారు. శాఖా గ్రంథాలయాధికారి రాఘవులు మాట్లాడుతూ జూన్ ఆరవ తేదీ వరకు చిన్నారులకు వివిధ సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు వేసవి శిక్షణ శిబిరాలకు చిన్నారులను పంపించాలని కోరారు. కార్యక్రమంలో నిర్వాహకులు బీ ప్రసాద్ పాల్గొన్నారు.

సీసీ రోడ్లు ప్రారంభం

పామర్రు: పామర్రు గ్రామంలో పలు సీసీ రోడ్లను స్థానిక ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజాతో కలిసి గురువారం మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పామర్రు గ్రామంలోని సాయినగర్‌లో ఎన్‌హెచ్ 165 రోడ్డు నుంచి శృతి హాస్పిటల్ వరకు రూ.7.70లక్షలతో సీసీ రహదారి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే సాయినగర్‌లో ఏ కుమార్ ఇంటి నుంచి రామకోటేశ్వరరావు ఇంటి వరకు రూ.4.25లక్షలతో సీసీ రోడ్డు, స్థానిక ఫైర్ స్టేషన్ ఏరియాలో ఎన్‌హెచ్ 165 నుంచి పడమట గంగ ఇంటి వరకు రూ. 7.40లక్షలలో సీసీ రోడ్డు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ఈ సీసీ రోడ్లు నిర్మించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి తాడిశెట్టి నరేష్, ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షుడు వల్లూరిపల్లి గణేష్, పార్టీ మండల అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్‌చంద్ర, నాయకులు జన్ను శోభన్‌బాబు, సుబ్రహ్మణ్యం, గుంపా గంగాధరరావు, పీఆర్ఏఈ రామారావు తదితరులు పాల్గొన్నారు.


పామర్రులో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా

విశ్వబ్రాహ్మణ సంఘ నూతన కార్యవర్గం ఎంపిక

కైకలూరు: నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘ నూతన కార్యవర్గం ఎంపిక గురువారం కైకలూరు వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో జరిగింది. ముఖ్య అతిథిగా కృష్ణాజిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు చేవూరి రమేష్ హాజరయ్యారు. నియోజకవర్గ అధ్యక్షుడిగా తిరిగి తుపాకుల సోమాచారి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లక్కోజు సురేష్, ప్రధాన కార్యదర్శిగా కర్రి మోజేష్‌కుమార్, కోశాధికారిగా దివిలి బ్రహ్మం ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం 2025-30 వరకు కొనసాగనుంది. ఈ సందర్భంగా 28 సంవత్సరాలుగా సంఘం బలోపేతానికి విశేష కృషి చేసిన తుపాకుల సోమాచారిని విశ్వకర్మ సేవా తపస్వీ బిరుదుతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రముఖులు పూలా రామచంద్రరావు(రాజీ), యనాల బసవయ్య, గంగునేని వరప్రసాద్, నక్కా చైతన్య శ్రీను, ఉప్పలబత్తుల శివకేశవరావు, పట్నాల శేషగిరిరావు, కోడూరి నాగేశ్వరరావు, యలవర్తి కోటేశ్వరరావు, రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ కార్యవర్గ సభ్యులు దేవరపల్లి శర్మ, వడ్లమన్నాటి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


నూతన అధ్యక్షుడు సోమాచారిని సత్కరిస్తున్న విశ్వబ్రాహ్మణులు

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

గన్నవరం: స్థానిక శ్రీకృష్ణనగర్‌లోని శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమాంబ వార్ల దేవస్థానంలో గురువారం ఆలయ దశమ వార్షిక వేడుకలు, ఆరాధనోత్సవాలను ఘనంగా నిర్వహించారు. తొలుత స్వామివారికి సుప్రభాత సేవ, పంచామృత సేవ జరిపారు. అనంతరం సహస్రనామార్చనలు, ఉత్సవమూర్తులకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. ఉదయం తొమ్మిది గంటలకు సుముహూర్తంలో శ్రీగోవిందమాంబ సమేత శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వార్లకు శాంతి కల్యాణ మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా జరిపారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నసమారాధన చేశారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై స్వామివార్లకు గ్రామోత్సవాన్ని నిర్వహించారు. పలువురు ఆలయ కమిటీ సభ్యులు, విశ్వబ్రాహ్మణ సంఘం నేతలు పాల్గొన్నారు.

రేపటి నుంచి వైద్య శిబిరాలు

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరులో శని, ఆదివారాలు ఉచిత వైద్య మెగా శిబిరాలను నిర్వహించనున్నట్లు ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ సీఎల్ వెంకట్రావు గురువారం విలేకరులకు తెలిపారు. జిల్లాలోనే గాక ఇతర జిల్లాల నుంచి వచ్చే రోగులకు కూడా తమ వైద్యులు వివిధ రుగ్మతలకు వైద్య పరీక్షలు చేస్తారని చెప్పారు. అలాగే ఉచిత మందులను కూడా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.


విద్యార్థులకు ఆటల పోటీలు

ముదినేపల్లి రూరల్: వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా స్థానిక శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు గురువారం ఆటల పోటీలు, పుస్తక పఠనం నిర్వహించారు. లైబ్రేరియన్ ఎం.శ్రీదేవి ఆధ్వర్యంలో క్యారమ్స్, చదరంగం, లూడో, వైకుంఠపాళి వంటి ఆటల పోటీలు నిర్వహించారు. విజ్ఞాన దాయకమైన పుస్తకాలు పంపిణీ చేసి విద్యార్థులతో పఠనం చేయించారు.

6 నుంచి వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు

ముదినేపల్లి రూరల్: మండలంలోని ఊటుకూరు శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల ఆరు నుంచి ఎనిమిదవ తేదీ వరకు జరగనున్నట్లు నిర్వాహకులు గురువారం తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా 6న శ్రీవారికి పంచామృతాభిషేకం, నవకలశ స్నపన, స్వామివారిని పెండ్లికుమారుడు, అమ్మవార్లను పెండ్లికుమార్తెలుగా అలంకరిస్తారు. ఏడున నిత్యహోమం, బలిహరణ, శ్రీవారి బ్రహ్మోత్సవ తిరుకల్యాణం, ఎనిమిదిన నిత్యహోమం, పూర్ణాహుతి, చక్రస్నానం కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. ఆలయానికి హైదరాబాద్‌కు చెందిన జూలూరి శ్రీనివాసులు, అరుణ దంపతులు ఏసీ బహూకరించినట్లు నిర్వాహకులు తెలిపారు.

చెరువుల్లో నీటిని నింపడానికి చర్యలు



గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు మండలంలోని గ్రామ పంచాయితీ మంచి నీటి చెరువుల్లో వేసవిని పురస్కరించుకుని తాగునీటిని నింపుకోవడానికి చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ టీ విజయసారథి ఆదేశించారు. గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడుతూ చెరువుల్లో తాగునీటిని నింపుకొనేందుకు ఇరిగేషన్ ఇంజినీరింగ్ అధికారులు మంచినీటి బోదెలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతపై పోలీసు సిబ్బంది అవగాహన కలిగించాలని కోరారు. అలాగే వివిధ శాఖలపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఎంఈఓ జీ గోపాలరావు, ఏఈ నాగేశ్వరరావు, సర్పంచులు రేమల్లి తాతబ్బాయ్, కోటప్రోలు నాగు, వీర్నాల లక్ష్మణరావు, ఎంపీటీసీ సభ్యుడు ముక్కు సోమేశ్వరరావు పాల్గొన్నారు.

క్లుప్తంగా

షూటింగ్ చాంపియన్‌షిప్‌లో ఏఎన్నార్ విద్యార్థుల ప్రతిభ



గుడివాడ టౌన్: ఏఎన్నార్ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థులు షూటింగ్ చాంపియన్‌షిప్ శిక్షణ పోటీల్లో పాల్గొని పతకాలు సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ పీజేఎస్ కుమార్ గురువారం తెలిపారు. గత నెల 19 నుంచి 30వ తేదీ వరకు కాకినాడ జిల్లా పెద్దాపురం నవోదయ విద్యాలయంలో జరిగిన ఇంటర్ డైరెక్టరేట్ స్పోర్ట్స్ చాంపియన్‌షిప్‌లో ఈ శిక్షణ జరిగిందని వివరించారు. కళాశాలకు చెందిన చేబ్రోలు సన్ని, ఎమ్ వరుణ్‌కుమార్, పీ ఆదిత్య యువరాజ్, పీ వెంకటరమణ, టీ కృష్ణప్రసాద్, బీ మానస, కే రాములమ్మ, షేక్ రహీమున్నీసా ఉత్తమ ప్రతిభను కనబరిచారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ కేఎస్ అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ బీఏఎస్ పద్మజ, ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ ఎండీ సలీమ్ అభినందించారు.

కనకదుర్గకు డీఎన్నార్ నివాళి



ముదినేపల్లి రూరల్: గురజ వైఎస్సార్ సీపీ నాయకుడు పోకల కృష్ణ మాతృమూర్తి కనకదుర్గకు పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) నివాళులర్పించారు. కృష్ణ తల్లి ఇటీవల మృతిచెందగా గురువారం సంస్మరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డీఎన్నార్ కనకదుర్గ కుటుంబసభ్యులను పరామర్శించడంతో పాటు ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, నాయకులు మేడూరి వెంకటేశ్వరరావు, కూనపురెడ్డి సత్యనారాయణ, మీసాల రామకృష్ణ, ముప్పిశెట్టి శ్రీనివాసరావు, గణేష్, బుజ్జి, ఆదిమురళి, పగడాల నాగు, మామిడిపల్లి రంగారావు పరామర్శించిన వారిలో ఉన్నారు.

సామాజిక పింఛన్ల పంపిణీ

పామర్రు: స్థానిక గాంధీనగర్‌లో ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారునికి పింఛన్ ఇవ్వడం జరుగుతోందని అన్నారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి తాడిశెట్టి నరేష్, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

లూర్ధుమాత మహోత్సవాలు ప్రారంభం



మండవల్లి: మండలంలోని భైరవపట్నంలో విచారణ గురువులు సంకుర్ల శాంతిరాజు ఆధ్వర్యంలో గురువారం లూర్ధుమాత మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. విచారణ గురువు శాంతిరాజుచే జపమాల ధ్యానం, స్తుతి ఆరాధన, సమష్టి దివ్యబలి పూజ నిర్వహించారు.

అన్నసమారాధన

మండవల్లి: మండవల్లి పీహెచ్‌సీ వద్ద కొలువై ఉన్న శ్రీ షిర్డీసాయిబాబా ఆలయంలో గురువారం అన్నసమారాధన నిర్వహించారు. తొలుత బాబావారికి విశేష పూజలు చేశారు. అనంతరం భక్తులు పెద్దసంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు గుడివాడ చిట్టిబాబు, బందారు వెంకయ్య, వెంకటేశ్వరరావు, పెరుమాళ్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి



కైకలూరు: జమ్మూ-కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడిని ఖండిస్తూ కైకలూరు నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గ అధ్యక్షుడు తుపాకుల సోమాచారి అధ్యక్షతన జరిగిన ర్యాలీలో పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ అమాయకులైన ప్రజలను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కృష్ణాజిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు చేవూరి రమేష్, నాయకులు వల్లూరి కాళిదాసు, మంతెన ప్రదీప్, వంజరపు వెంకటరమణ, పోట్నూరి సత్యనారాయణ, బొడ్డు సత్యనారాయణ, రాయదేవుడు తదితరులు పాల్గొన్నారు.